



స్తారో ఇవ్వరో? కనీసం ఆరవం రావాలి ఎన్న సాపడింగళా? లాభంలేదు. తన కరవం రాదు; ఎన్నటికీరాదు.

ఈ భాస్కరంగా డెవతెనో పట్టాడు. కనీసం పట్టటానికి చూస్తున్నాడు. సాయం కాలం ఎటోపోతాడు. తను వెంటరావటం వాడి కిష్టంలేదు పైకి అనడుగావి తెలుస్తూనే ఉంది.

"నాకేమన్నా ఉత్తరాలు వస్తే చించి చూసేవురో! జాగ్రత్తగా ఉండు!"

నవ్వుతూనే! లోపల వాడిబెదురు తనకు కనిపించటం లేదని పిచ్చి వెధవ!

సాయంకాలంపూట ఇంటో కూర్చుంటే తోచదు. భాస్కరందగ్గిర మేరి యా మాంకు తప్ప వేరేపుస్తకం లేదు.

దీపాలు పెట్టేవేళ, వచ్చింది. దూకుడుగా. తలుపుతోసుకుని. కాళికా శక్తల్లే

'ఏదండీ, భాస్కరావుండేది ఇక్కడ కాదూ"

"అవును. ప్రస్తుతం ఇంటోలేదు. యువ

ఎనిమిది తొమ్మిదింటి దాకారాడు."

"ఏతికి పోయినాడు నేను వచ్చానని చెప్పండి ఇంకోసారి అటువంటి ఉత్తరం రాస్తే పీప్పగల గొట్టిస్తానని చెప్పండి ఎవరనుకున్నాడో?"

వెళ్ళిపోయింది.

అందమైన మనిషి. అంత కోపంలో కూడా అందం నిలబెట్టుకున్నది చాలా కష్టం, కాస్త కోపంవస్తే వికారంగా అయిపోతారు చాలామంది.

ఆమె ఎవరో తనకు తెలుసు ననుకున్నది. ఏ ఉత్తరమో అదికూడా తెలుసు ననుకున్నది. తనూ భాస్కరమూ కలిపి నాటకం ఆడుతున్నారనుకున్నది.

భాస్కరంగాడా పిల్లకేం ఉత్తరం రాసి ఉంటాడు?

జరిగిందంతా విని భాస్కరంగాడు రహస్యం బయట పెట్టేశాడు ఆ పిల్ల పేరు జానకి. భోగంవాళ్ళపిల్ల ఒంగోలు తాలూకా. వాళ్ళమ్మ ఇంకా వృత్తిలో

